# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.25-08-2025** సోమవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 22-08-2025.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/149- ది.28-07-2025 సోమవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/150- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన పద్మావతి ఘాట్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము నందలి పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకు ఇచ్చుటకుగాను ది.02-05-2025న టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును జారీచేసి, ది.04-05-2025న దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము ది.15-05-2025వ తేది సాయంత్రము 4.00 గం.లకు టెండరు కమిటీ ఆధ్వర్యములో ఎస్టేట్ విభాగము నందు బహిరంగ వేలము నిర్వహించడమైనది. టెండరు నందు పాల్గొనిన సింగిల్ టెండరుదారుడు బహిరంగ వేలము మరియు సీల్డ్ టెండర్ల నందు ఆఫర్ చేసిన గుడ్ విల్ వివరములు ఈ క్రింది పట్టికలో చూపటమైనది.

**<u>పద్మావతి ఘాట్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము:</u>**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** |
| 1 | షేక్ నదీం అహ్మద్, S/o. షేక్ నూర్ అహ్మద్ | 3,34,800/- | **3,55,786/-** | 3,50,000/- | 83,700/- | సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన టెండరు దారుడు |

శ్రీ షేక్ నదీం అహ్మద్, S/o. షేక్ నూర్ అహ్మద్ గారు సీల్డ్ టెండరు నందు రూ.3,55,786/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.20,986/-లు అదనముగా ఉన్నది.

కేంద్ర ప్రభుత్వము వారు నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax (Rate) (Under GST, Point No.4, Chapter No.99) అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు సూచనలు యిచ్చియున్నారు. కావున, అకౌంట్స్ కన్సల్టెంట్ వారు ఇచ్చిన సూచనల ప్రకారం, పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2022-2023/187, ది.06-02-2023 నందు ఆమోదించడమైనది.

కావున, పద్మావతి ఘాట్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశమునకు శ్రీ షేక్ నదీం అహ్మద్, S/o షేక్ నూర్ అహ్మద్ గారు టెండరు-కం-బహిరంగ వేలములో సీల్డ్ టెండర్ నందు హెచ్చు మొత్తము రూ.3,55,786-/లు ఆఫర్ చేసినందున, GSTని మినహాయించుచూ మరియు సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.88,947/- (రూ.29,649/- X 3 నెలలు)లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి పద్మావతి ఘాట్ ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును శ్రీ షేక్ నదీం అహ్మద్, S/o షేక్ నూర్ అహ్మద్ గారికి ఒక సంవత్సర కాలము పాటు లీజు కేటాయించు విషయముపై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-112806/2021 – E.No.49776)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.128, తేది.28-07-2025 నందు వాయిదా వేయడమైనది)***

3/151- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం (IGMC Stadium Complex) నందలి షాపు నెం.26 (ST) & 47 (SC) షాపులను లీజుకు కేటాయించుటకు ది.04-05-2025న దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి, ది.15-05-2025న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా, షాపు నెం.26 (ST)నకు 7 మంది & షాపు నెం.47 (SC)నకు 8 మంది టెండర్లు దాఖలు చేసియున్నారు. టెండరు కమిటీ వారి ఆధ్వర్యములో సదరు షాపులకు నిర్వహించిన టెండరు-కం-బహిరంగ వేలములో షాపుల వారీగా టెండరుదారులు బహిరంగ వేలము మరియు సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 26 (ST) 132 Sft. | Garika Amruth Kaur, C/o G.Mahesh Babu, Cell No. 9849413584 & 7989035057. | 2,79,162/- | 4,28,924/- | **35,80,000/-** | 69,791/- | 330/- | హెచ్చు టెండరుదారుడు |
| 2 | | Bhukya Syam Prasad Naik, S/o B.Srinivasa Rao, Cell No.9603167308 | 2,79,162/- | 4,50,000/- | **35,70,000/-** | 69,791/- | 330/- | 2వ టెండరుదారుడు |
| 3 | | Garika Durga Prasad, S/o G.Sitha Ramaiah, Cell No.7989035057. | 2,79,162/- | 4,38,924/- | **33,80,000/-** | 69,791/- | 330/- | -- |
| 4 | | Bhukya Shirisha, D/o B.Ravindra, Cell No.8143879191. | 2,79,162/- | 8,00,000/- | **28,20,000/-** | 69,791/- | 330/- | -- |
| 5 | | Bhukya Lalitha Devi, C/o B.Hemla, Cell No.9440428619. | 2,79,162/- | 10,09,999/- | **18,50,000/-** | 69,791/- | 330/- | -- |
| 6 | | Bhukya Surya Prakash, S/o B.Siva Kumar, Cell No.9959403590. | 2,79,162/- | 7,50,000/- | **11,30,000/-** | 69,791/- | 330/- | -- |
| 7 | | Bajatra Nagaraju, S/o Yallappa, Cell No.9989083117. | 2,79,162/- | 5,10,000/- | -- | 69,791/- | 330/- | -- |
| 8 | 47 (SC) 288 Sft. | Kanaparthi Kotaiah, S/o K.Gopala Rao, Cell No.8897791861. | 5,58,324/- | 21,99,999/- | **32,00,000/-** | 1,39,581/- | 720/- | హెచ్చు టెండరుదారుడు |
| 9 | | Ittadi Ashok, S/o I.Raju, Cell No.9985650415. | 5,58,324/- | 20,01,999/- | **31,30,000/-** | 1,39,581/- | 720/- | 2వ టెండరుదారుడు |
| 10 | | Marlapudi Mohan Mithra, S/o M.Satyanandam, Cell No.9703551122. | 5,58,324/- | 7,89,999/- | **26,20,000/-** | 1,39,581/- | 720/- | -- |
| 11 | | Nari Swarna Kumar, S/o N.Marku, Cell No.9063092097. | 5,58,324/- | 10,02,000/- | **25,00,000/-** | 1,39,581/- | 720/- | -- |
| 12 | | Tokala Syam Kumar, S/o T.Ananda Rao, Cell No.9885677899. | 5,58,324/- | -- | **11,60,000/-** | 1,39,581/- | 720/- | -- |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 13 | | Thokala Vijaya Raju, S/o T.Koteswara Rao, Cell No.9912516999. | 5,58,324/- | 3/- | **8,85,000/-** | 1,39,581/- | 720/- | -- |
| 14 | | Bunga Ramesh, S/o B.Veeraswamy, Cell No.7569623238. | 5,58,324/- | 11,50,000/- | -- | 1,39,581/- | 720/- | -- |
| 15 | | Jampana Srinivasa Rao, S/o J.Venkateswara Rao, Cell No.9848728499. | 5,58,324/- | 9,00,009/- | -- | 1,39,581/- | 720/- | -- |

ఇందుపై, బహిరంగ వేలము నందు షాపు నెం.26 (ST)నకు గరిక అమృత్ కౌర్ గారు రూ.35,80,000/-లతో మరియు షాపు నెం.47 (SC)నకు శ్రీ కనపర్తి కోటయ్య గారు రూ.32,00,000/-లతో హెచ్చు టెండరుదారులుగా నిలిచియున్నారు.

IGMC Stadium Complex నందలి షాపు నెం.26 (ST) & 47 (SC)లకు టెండరు-కం-బహిరంగ వేలములో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారులు మరియు వారి యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, ఈ క్రింది పట్టికలో తెలిపిన విధముగా విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లింపులు చేయవలయును.

| వ. నం. | షాపు నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫర్ చేసిన గుడ్ విల్ రూ. | చెల్లించిన EMD రూ. | చెల్లించవలసిన గుడ్ విల్ రూ. | చెల్లించవలసిన GST రూ. | చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్ (6 నెలల అద్దె) రూ. | ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ను నగరపాలక సంస్థ, ఇంజనీరింగ్ విభాగమునకు నేరుగా చెల్లించవలయును రూ. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 26 (ST) | గరిక అమృత్ కౌర్ | 35,80,000/- | 69,791/- | 35,10,209/- | 6,44,400/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 1,980/- (నెల అద్దె రూ.330 X 6) | 15,000/- |
| 2 | 47 (SC) | కనపర్తి కోటయ్య | 32,00,000/- | 1,39,581/- | 30,60,419/- | 5,76,000/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 4,320/- (నెల అద్దె రూ.720 X 6) | 15,000/- |

కావున, IGMC Stadium Complex నందలి షాపు నెం.26 (ST)కు హెచ్చు టెండరుదారురాలైన గరిక అమృత్ కౌర్ గారికి మరియు షాపు నెం.47 (SC)ను హెచ్చు టెండరుదారుడైన శ్రీ కనపర్తి కోటయ్య గారికి నెలసరి అద్దె + అమలులో వున్న GST రేట్లతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N5-102034/2021 – E.No.49786)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.130, తేదీ.28-07-2025 నందు వాయిదా వేయడమైనది)***

4/152- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.27 (SC), షాపు నెం.25 (ST), షాపు నెం.6 (PHC) మరియు జనరల్ వారికి షాపు నెం.9, 13, 14, 29, 30, 35 & ఫస్ట్ ఫ్లోర్ నందలి షాపు నెం.FF1 షాపులను లీజుకు కేటాయించుటకు ది.04-05-2025న దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి, ది.15-05-2025న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా, షాపు నెం.6 (PHC)నకు సింగిల్ టెండరు, షాపు నెం.13 (జనరల్)నకు సింగిల్ టెండరు దాఖలు చేసియున్నారు. షాపు నెం.9 (జనరల్)కు రెండు టెండర్లు, షాపు నెం.14 (జనరల్)నకు రెండు టెండర్లు మరియు షాపు నెం.27 (SC)నకు రెండు టెండర్లు దాఖలు చేసియున్నారు. టెండరు కమిటీ వారి ఆధ్వర్యములో సదరు షాపులకు నిర్వహించిన టెండరు-కం-బహిరంగ వేలములో షాపుల వారీగా టెండరుదారులు బహిరంగ వేలము మరియు సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 6 (PHC) 183.75 | Maadala Nagamma, D/o M.Venkatesh, Cell No.6281667893. | 1,36,512/- | 1,38,000/- | **1,40,000/-** | 35,000/- | 459/- | **Single Bidder** |
| 2 | 13 (General) 183.75 Sft. | Bodhanampati Srinivasarao, S/o B.Venkateswarlu, Cell No.9391332803. | 1,29,600/- | 1,30,500/- | **1,30,600/-** | 32,400/- | 3,600/- | **Single Bidder** |
| 3 | 9 (General) 183.75 Sft. | Madireddy Vijayadurga, W/o M.Obul Reddy, Cell No.8639877527. | 1,36,512/- | 1,42,000/- | **1,47,000/-** | 34,128/- | 3,792/- | 1st Highest Bidder |
| 4 | | Chinnam Ravi Sankar, S/o Ch. Venkata Swamy, Cell No.9441848007. | 1,36,512/- | 1,38,000/- | **1,45,000/-** | 35,000/- | 3,792/- | 2nd highest Bidder |
| 5 | 14 (General) 183.75 Sft. | Madireddy Obul Reddy, S/o M.Obula Reddy, Cell No.9246464701. | 1,29,600/- | **1,88,888/-** | 1,45,000/- | 32,400/- | 3,600/- | 1st Highest Bidder |
| 6 | | Bodhanampati Srinivasarao, S/o B.Venkateswarlu, Cell No.9391332803. | 1,29,600/- | 1,30,500/- | **1,43,000/-** | 32,400/- | 3,600/- | 2nd highest Bidder |
| 7 | 27 (SC) 78 Sft. | Ramakuri Sunil Kumar, S/o R.Venkateswara Rao, Cell No.9705326396. | 1,02,384/- | 1,05,000/- | **1,10,000/-** | 26,000/- | 195/- | 1st Highest Bidder |
| 8 | | Adimalla Praveen Chaitanya, S/o A.Madhu Babu, Cell No.9390346463. | 1,02,384/- | **1,03,000/-** | -- | 26,000/- | 195/- | 2nd highest Bidder |

పై పట్టిక నందు బహిరంగ వేలము నందు షాపు నెం.6 (PHC)నకు రూ.1,40,000/-లను మాదల నాగమ్మ గారు హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన సింగిల్ టెండరుదారురాలు, షాపు నెం.13 (జనరల్)నకు రూ.1,30,600/-లను శ్రీ బోధనంపాటి శ్రీనివాసరావు గారు హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన సింగిల్ టెండరుదారుడు, మరియు షాపు నెం.9 (జనరల్)నకు శ్రీమతి మాదిరెడ్డి విజయదుర్గ గారు రూ.1,47,000/-లతో హెచ్చు టెండరుదారురాలు, షాపు నెం.14 (జనరల్)నకు శ్రీ మాదిరెడ్డి ఓబుల్ రెడ్డి గారు సీల్డ్ టెండరు నందు రూ.1,88,888/-లతో హెచ్చు టెండరుదారులు మరియు షాపు నెం.27 (SC)నకు శ్రీ రామకూరి సునీల్ కుమార్ గారు రూ.1,10,000/-లతో హెచ్చు టెండరుదారులుగా నిలిచియున్నారు.

బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.6 (PHC), షాపు నెం.13 (జనరల్), షాపు నెం.9 (జనరల్), షాపు నెం.14 (జనరల్) & షాపు నెం.27 (SC)లకు టెండరు-కం-బహిరంగ వేలములో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారులు మరియు వారి యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, ఈ క్రింది పట్టికలో తెలిపిన విధముగా విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లింపులు చేయవలయును.

| వ.నం. | షాపు నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫర్ చేసిన గుడ్ విల్ రూ. | చెల్లించిన EMD రూ. | చెల్లించవలసిన గుడ్ విల్ రూ. | చెల్లించవలసిన GST రూ. | చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్ ( 6నెలల అద్దె) రూ. | ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ను నగరపాలక సంస్థ ,ఇంజనీరింగ్ విభాగమునకు నేరుగా చెల్లించవలయును రూ. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 6(PHC) | మాదల నాగమ్మ | 1,40,000/- | 35,000/- | 1,05,000/- | 25,200/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 2,754/- (నెల అద్దె రూ.459 X 6) | 15,000/- |
| 2 | 13 (General) | శ్రీ బోధనంపాటి శ్రీనివాసరావు | 1,30,600/- | 32,400/- | 98,200/- | 23,508/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 21,600/- (నెల అద్దె రూ.3,600 X 6) | 15,000/- |
| 3 | 9 (General) | మాదిరెడ్డి విజయదుర్గ | 1,47,000/- | 34,128/- | 1,12,872/- | 26,460/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 22,752/- (నెల అద్దె రూ.3,792 X 6) | 15,000/- |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 4 | 14 (General) | మాదిరెడ్డి ఓబుల్ రెడ్డి | 1,88,888/- | 32,400/- | 1,56,488/- | 34,000/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 21,600/- (నెల అద్దె రూ.3,600 X 6) | 15,000/- |
| 5 | 27 (SC) | రామకూరి సునీల్ కుమార్ | 1,10,000/- | 26,000/- | 84,000/- | 19,800/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 1,170/- (నెల అద్దె రూ.195 X 6) | 15,000/- |

కావున, బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.6 (PHC)కు సింగిల్ టెండరుదారురాలైన మాదల నాగమ్మ గారికి, షాపు నెం.13 (జనరల్)కు సింగిల్ టెండరుదారుడైన శ్రీ బోధనంపాటి శ్రీనివాసరావు గారికి, షాపు నెం.9 (జనరల్)ను హెచ్చు టెండరుదారురాలైన శ్రీమతి మాదిరెడ్డి విజయదుర్గ గారికి, షాపు నెం.14 (జనరల్)ను హెచ్చు టెండరుదారుడైన శ్రీ మాదిరెడ్డి ఓబుల్ రెడ్డి గారికి మరియు షాపు నెం.27 (SC)ను హెచ్చు టెండరుదారుడైన శ్రీ రామకూరి సునీల్ కుమార్ గారికి నెలసరి అద్దె + అమలులో వున్న GST రేట్లతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-120862/2024 – E.No.75912)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.131, తేది.28-07-2025 నందు వాయిదా వేయడమైనది)***

5/153- Standing Committee S.C. R.No. 269/2023-24, Dt. 28-02-2024 వారి ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిమితుల్లోని వివిధ ప్రదేశాలలో 19 నమ్మ టాయిలెట్ల నిర్వహణ కోసం 11-06-2024 నుండి 10-06-2026 వరకు 2 సంవత్సరాల కాలానికి M/s. సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్, అయోధ్య నగర్, విజయవాడకు (LOA) అంగీకార లేఖ జారీ చేయబడినది. ఇందుకు గాను నెలకు రూ.1,63,332/- మరియు రెండు సంవత్సరాలకు రూ.39,19,968/- చెల్లించాలి, 11-06-2024 నుండి నెలవారీ ప్రాతిపదికన VMCకి చెల్లింపు చేయవలెను.

M/s.సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారు తమ లేఖ SAI/AP/VIJ/2025/205, Dt.19-03-2025 నందు CMOH వారికి ప్రతిపాదించబడిన 19 నమ్మ టాయిలెట్లు నందు క్రింద తెలిపిన 4 నమ్మ టాయిలెట్లు లేవనియు కావున వాటికి బదులుగా alternate సైట్ లో ఉన్నటువంటి టాయిలెట్ల నిర్వహణ కొరకు ఇవ్వవలసినదిగా లేదా నెల మొత్తము చెల్లించవలసిన అమౌంట్ నందు తగ్గింపు చేయవలసినదిగా కోరియున్నారు.

తదుపరి CMOH గారు తమ U.O నోట్ Rc. F10-122004/2023, Dt. 19-03-2025 తెలిపిన విధముగా 19 నమ్మ టాయిలెట్లకు గాను 15 నమ్మ టాయిలెట్లను మాత్రమే నిర్వహణ చేయుటకు అనుకూలమైనవిగా ఉన్నవి, మిగిలిన 4 నమ్మ టాయిలెట్లు అవి 1) చిట్టి గారి పార్క్ - 47వ డివిజన్, 2) కేశినేని ట్రావెల్స్, సాంబమూర్తి రోడ్ 36వ డివిజన్, 3) అలంకార్ థియేటర్ ఎదురుగా, సాంబమూర్తి రోడ్ -47వ డివిజన్, 4) స్వర్గపురి రోడ్, భ్రమరాంబపురం-22వ డివిజన్ వద్ద టాయిలెట్లు లేవనియు కావున M/s. సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారు representation పై తగు చర్యల కొరకు కోరియున్నారు.

CMOH గారు సదరు కాంట్రాక్టరు M/s. సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్, విజయవాడ వారి అభ్యర్థన మేరకు గాను, 4 నమ్మ టాయిలెట్లకు ప్రత్యామ్నాయంగా క్రింది 4 టాయిలెట్లను ప్రతిపాదించారు వాటి వివరాలు ఈ క్రింది పట్టికలో తెలపబడినవి.

| క్రమ సంఖ్య | వార్డ్ నెంబరు | టాయిలెట్ లొకేషన్ | కాంట్రాక్టు కాల పరిమితి | కాంట్రాక్టు ఏజెన్సీ పేరు |
|---|---|---|---|---|
| 1 | 23 | Besant Road, Governerpet | 03-01-2021 | Aswini Jha |
| 2 | 37 | Near Wholesale Vegetable Market | 27-07-2018 | Dr Ramana Raju |
| 3 | 37 | Head post office back side, Bhavannarayana Street | 03-01-2021 | Aswini Jha |
| 4 | 52 | KBN College, Kothapet | 11-09-2018 | Alok Kumar Singh |

కావున పైన పేర్కొన్న టాయిలెట్స్ కాంట్రాక్ట్ కాలపరిమితి ఇప్పటికే పూర్తి అయినందున నమ్మ టాయిలెట్లు లేని స్థానంలో ప్రత్యామ్నాయంగా పైన పేర్కొన్న 4 టాయిలెట్లను కేటాయించడానికి అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(Rc.SE-122004/2023)

6/154- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 59వ డివిజన్ లో గల ఐకానిక్ పార్క్ అభివృద్ధి చేయవలసిందిగా C.R.No: 140/564, Dt:25.03.2025 నందు కౌన్సిల్ వారు ప్రతిపాదను ఆమోదించి యున్నారు.

పైన పేర్కొనబడిన ఐకానిక్ పార్క్ అభివృద్ధి కొరకు ప్రతిపాదనను రూ.49.93 లక్షలతో అంచనాలు తయారుచేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Development of central park zone at iconic park ward-59 in circle-II area. | 49.93 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.49.93 లక్షలు సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3 – PD-3 (Parks) – 114644/2025)

7/155- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 59వ డివిజన్ లో గల ఐకానిక్ పార్క్ అభివృద్ధి చేయవలసిందిగా C.R.No: 140/564, Dt:25.03.2025 నందు కౌన్సిల్ వారు ప్రతిపాదను ఆమోదించి యున్నారు.

పైన పేర్కొనబడిన ఐకానిక్ పార్క్ అభివృద్ధి కొరకు ప్రతిపాదనను రూ.49.97 లక్షలతో అంచనాలు తయారుచేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Development of parking zone at iconic park ward-59 in circle-II area. | 49.97 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.49.97 లక్షలు సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3-PD-3 (Parks) – 114657/2025)

8/156- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్-2 ప్రాంతంలోని సచివాలయల ప్రాంగణంలో భద్రతా చర్యలను పెంచే దృష్ట్యా, 96 నంబర్ వార్డు సచివాలయాలకు కొత్త CCTV కెమెరాలు సచివాలయాలకు ఏర్పాటు చేయాలని ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు సూచించారు, వ్యూహాత్మక ప్రదేశాలలో CCTV కెమెరాలను ఏర్పాటు చేయాలని ఈ కెమెరాలు సమర్థవంతమైన పర్యవేక్షణ, శాంతిభద్రతల నిర్వహణ మరియు సిబ్బంది, సందర్శకులు మరియు ఆస్తి భద్రతను నిర్ధారించడంలో సహాయపడతాయి.

దీనిపై ఎగ్జిక్యూటివ్ అథారిటీ సూచనల ప్రకారం పైన పేర్కొన్న 96 నంబర్ వార్డు సచివాలయాలకు కొత్త CCTV కెమెరాలు ఏర్పాటు చేయుటకు 2MP 30 IR IP CP Plus Camera" లు ఇన్‌స్టాల్ చేయుటకు 2024-25 SSR రేట్లు మరియు స్థానిక కొటేషన్ రేట్ల ఆధారంగా తయారు చేసిన అంచనా GST@18%, Qc@0.181%, Qc@18%పై GST మరియు NAC@0.1%తో సహా రూ.37,77,000/- గా వచ్చిన మొత్తమును నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు పరిపాలనా అనుమతి కొరకు స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.
(Rc.E3-113766/2025)

9/157- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్- 3 ప్రాంతంలో ఉన్న 105 నంబర్ వార్డు సచివాలయాలకు న్యూ C.C.కెమెరాల ఏర్పాటు చేయాలని ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు సూచించారు. సచివాలయం ప్రాంగణంలో భద్రతా చర్యల దృష్ట్యా, చట్టవిరుద్ధ కార్యకలాపాలను నివారించడానికి, సిబ్బంది, సందర్శకులు కదలికలను గమనించుటకు మరియు పరిపాలన సౌలభ్యం దృష్ట్యా పర్యవేక్షణ కోసం సహాయపడతాయి అని, అందువలన ఈ C.C. కెమెరాల ఏర్పాటు చేయాలని ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు సూచించారు.

తదనుగుణముగా సర్కిల్- 3 ప్రాంతంలో ఉన్న 105 నంబర్ వార్డు సచివాలయాలకు న్యూ C.C. కెమెరాల ఏర్పాటు చేయుటకు స్థానిక మార్కెట్ రేట్లు ప్రకారము అంచనాలు తయారు చేయగా దాని విలువ రూ.41,07,000/- లు వచ్చినది.

కావున నగరపాలక సంస్థ పరధిలో సర్కిల్- 3 ప్రాంతంలో ఉన్న 105 నంబర్ వార్డు సచివాలయాలకు న్యూ C.C.కెమెరాల ఏర్పాటుకొరకు రూ.41,07,000/- లకు తయారు చేసిన అంచనాలను నగరపాలక సంస్థ సాధారణ బడ్జెట్ నుండి ఖర్చు చేయు అనుమతితో పరిపాలనా అనుమతి కొరకు స్థాయి సంఘము వారికి సమర్పించడమైనది.
(ఆర్.సి.ఇ3- 113899/2025)

10/158- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్-1 ప్రాంతంలోని సచివాలయల ప్రాంగణంలో భద్రతా చర్యలను పెంచే దృష్ట్యా, 90 నంబర్ వార్డు సచివాలయాలకు కొత్త CCTV కెమెరాలు సచివాలయలకు ఏర్పాటు చేయాలని ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారు సూచించారు, వ్యూహాత్మక ప్రదేశాలలో CCTV కెమెరాలను ఏర్పాటు చేయాలని ఈ కెమెరాలు సమర్థవంతమైన పర్యవేక్షణ, శాంతిభద్రతల నిర్వహణ మరియు సిబ్బంది, సందర్శకులు మరియు ఆస్తి భద్రతను నిర్ధారించడంలో సహాయపడతాయి.

దీనిపై ఎగ్జిక్యూటివ్ అథారిటీ సూచనల ప్రకారం పైన పేర్కొన్న 90 నంబర్ వార్డు సచివాలయాలకు కొత్త CCTV కెమెరాలు ఏర్పాటు చేయుటకు 2MP 30 IR IP CP Plus Camera" లు ఇంస్టాల్ చేయుటకు 2024-25 SSR రేట్లు మరియు స్థానిక కొటేషన్ రేట్ల ఆధారంగా తయారు చేసిన అంచనా GST@18%, Qc@0.181%, Qc@18%పై GST మరియు NAC@0.1%తో సహా రూ.38,40,000/- గా వచ్చిన మొత్తమును నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు పరిపాలనా అనుమతి కొరకు స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.
(Rc.E3-114637/2025)

11/159- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 64 డివిజన్లలో ప్రతి ఇంటింటి నుండి చెత్త సేకరణ చేసి కంపాక్టర్ బిన్స్ లో వేయుట జరుగుతుంది. అయితే ప్రస్తుతం ప్రతి డివిజన్లో కంపాక్టర్ బిన్స్ రిపైర్లు చేయుటకు వీలుగా లేని కంపాక్టర్ బిన్స్ స్థానములో కొత్త కంపాక్టర్ బిన్స్ పారిశుధ్య పనులకు అంతరాయము కలుగకుండా ఉండుటకు కొత్తవి అవసరము ఉంది. కావున సర్కిల్-II 21 డివిజన్లలో 113 No's కంపాక్టర్ బిన్స్ అవసరమున్నది.

కావున చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ వారి రిక్వైర్మెంట్ అనుసరించి 113 No's కంపొస్టర్ బిన్స్ కొనుగోలు నిమిత్తము అంచనాలను ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| S.No. | Name of The Work | Estimate Amount Rs. |
|---|---|---|
| 1 | విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగానికి కంపొస్టర్ బిన్స్ తయారీ, సరఫరా చేయుటకు అంచనా విలువ అన్ని ప్రొవిజన్స్ తో కలిపి. | 43,42,000.00 |

పైన తెలిపిన విధముగా పబ్లిక్ హెల్త్ విభాగంలో 113 నెంబర్ల కంపొస్టర్ బీన్స్ తయారీ, సరఫరా మరియు పంపిణీ చేయుటకు తయారు చేసిన అంచనా విలువ రూ.43.42 లక్షలకు గాను పరిపాలన ఆమోదం కొరకు, సదరు పనిని e- Procurement ద్వారా టెండర్ పిలుచుటకు మరియు సదరు మొత్తమునకు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చుచేయుటకు గాను అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన సమర్పించడమైనది.
(Rc.V1-114691/2025)

12/160- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 64 డివిజన్లలో ప్రతి ఇంటింటి నుండి చెత్త సేకరణ చేయుటకు మరియు రోడ్డు స్వీపింగ్ చేసిన పోగులను లోడర్ పాయింట్ల వద్దకు రవాణా చేయుటకు మూడు చక్రాల ట్రాలీలను ఉపయోగించడం జరుగుతుంది. అయితే ప్రస్తుతం ప్రతి డివిజన్లో మూడు చక్రాల ట్రాలీల సంఖ్య తక్కువగా ఉన్నందున, పారిశుధ్య పనులకు అంతరాయము కలుగకుండా ఉండుటకు కొత్తవి ప్రోక్యూర్మెంట్ చేసుకోవాల్సిన అవసరము ఉంది. కావున సర్కిల్-II 21 డివిజన్లలో మూడు చక్రాల ట్రాలీలు 121 No's అవసరమున్నది.

కావున చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ వారి రిక్వైర్మెంట్ అనుసరించి 121 No's మూడు చక్రాల ట్రాలీలు కొనుగోలు నిమిత్తము అంచనాలను ఈ క్రింది విధముగా తయారుచేయడమైనది.

| S.No. | Name of The Work | Estimate Amount Rs. |
|---|---|---|
| 1 | విజయవాడ నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగానికి మూడు చక్రాల ట్రాలీలు తయారీ, సరఫరా చేయుటకు అంచనా విలువ అన్ని ప్రొవిజన్స్ తో కలిపి. | 26,04,000.00 |

పైన తెలిపిన విధముగా పబ్లిక్ హెల్త్ విభాగంలో 121 నెంబర్ల మూడు చక్రాల ట్రాలీలు తయారీ, సరఫరా మరియు పంపిణీ చేయుటకు తయారు చేసిన అంచనా విలువ రూ.26.04 లక్షలకు గాను పరిపాలన ఆమోదం కొరకు, సదరు పనిని e-Procurement ద్వారా టెండర్ పిలుచుటకు మరియు సదరు మొత్తమునకు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చుచేయుటకు గాను అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన సమర్పించడమైనది.
(Rc.V1-114694/2025)

13/161- వర్క్స్ డివిజన్-3 స్థానిక 11వ డివిజన్ నందు గల RAMC పాఠశాల లో గల అంగన్వాడి భవనము, HT లైన్ రోడ్డు విస్తరణ లో భాగముగా తొలగించబడినది. అంగన్వాడి భవనమునకు ప్రత్యామ్నాయంగా వేరొక భవనమును RAMC పాఠశాల ఆవరణలో నిర్మాణము చేయవలసినదిగా అంగన్వాడి నిర్వాహకులు కోరియున్నారు.

సదరు కోరిక అనుసరించి అంగన్వాడి భవనము నిర్మాణమునకు అంచనాలు తయారు చేయడం జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు స్థాయి సంఘము వారి ఆమోదం కొరకు ఉంచడమైనది.

| S.No. | Name of the Work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Construction of Kitchen, Store Room and class room for Anganwadi Building in RAMC School in 11th division. | 31.40 Lakhs |

పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను రూ.31.40 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు మరియు e-ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘము వారి ముందు ఉంచడమైనది.
(Rc.E4-111630/2025)

14/162- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశము నందలి పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు ఈ-ప్రొక్యూర్ మెంట్ (e-Procurement) ద్వారా లీజుకు ఇచ్చుటకుగాను ది.01-07-2025 & 08-07-2025న టెండరు నోటీసును దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము ది.31-07-2025న ఈ-ప్రొక్యూర్ మెంట్ (e-Procurement) పోర్టల్ ను తెరవగా, నలుగురు (4) బిడ్డర్లు టెండర్లు దాఖలు చేయగా, టెండరు నిబంధనల ప్రకారము ఆఫీసు వారు సూచించిన ట్రేడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, GST డాక్యుమెంట్ మరియు బ్యాంకు ఎకౌంటు మొదటి పేజి మొదలైన పత్రములు సమర్పించియున్నందున నలుగురు బిడ్డర్లు అర్హత పొందియున్నారు. తదుపరి, సదరు బిడ్డర్లు ఈ-ప్రొక్యూర్ మెంట్ (e-Procurement) పోర్టల్ నందు కోట్ చేసిన వివరములు ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

**అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశము (Tender ID No.828323):**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | ఈ-ప్రొక్యూర్ మెంట్ (e-rocurement) పోర్టల్ నందు కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **6** | **7** |
| 1 | మైలవరపు వీరబాబు, విజయవాడ. | 10,65,812/- | 19,99,555/- | Rs.2,66,500/- through online vide payment ID - 2739672, Dt.31-07-2025 | H1 |
| 2 | వందన, విజయవాడ. | 10,65,812/- | 16,39,999/- | Rs.2,66,500/- through online vide payment ID - 2739683, Dt.31-07-2025 | H2 |
| 3 | M/s.విజయసాయి బుక్ సెంటర్, విజయవాడ. | 10,65,812/- | 15,99,999/- | Rs.2,66,500/- through online vide payment ID - 2739332, Dt.31-07-2025 | H3 |
| 4 | M/s.సుభారోజ్ ఎంటర్ ప్రైజెస్, విజయవాడ. | 10,65,812/- | 15,21,000/- | Rs.2,66,500/- through online vide payment ID - 2738785, Dt.30-07-2025 | H4 |

శ్రీ మైలవరపు వీరబాబు ఈ-ప్రొక్యూర్ మెంట్ నందు రూ.19,99,555/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.9,33,783/-లు అదనముగా ఉన్నది.

కేంద్ర ప్రభుత్వము వారు నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax (Rate) Under GST, Point No.4, Chapter No.99 అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు సూచనలు ఇచ్చియున్నారు. సదరు కేంద్ర ప్రభుత్వము వారి నోటిఫికేషన్ ప్రకారం, పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2022-2023/187, ది.06-02-2023 నందు ఆమోదించడమైనది.

కావున, అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశమునకు శ్రీ మైలవరపు వీరబాబు గారు ఈ-ప్రొక్యూర్ మెంట్ (e-Procurement) నందు హెచ్చు మొత్తము రూ.19,99,555/-లు ఆఫర్ చేసినందున, GSTని మినహాయించుచూ మరియు సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.4,99,890/- (రూ.1,66,630/- X 3 నెలలు)లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును శ్రీ మైలవరపు వీరబాబు గారికి ఒక సంవత్సర కాలము పాటు లీజు కేటాయించు విషయముపై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N2-107155/2021 – E.No.5633)

15/163- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 ఏరియాలోని ఈ క్రింది తెలిపిన కాంప్లెక్స్ ల నందలి షాపుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల యొక్క లీజుకాలము 25 సంవత్సరములు లోపు వున్నందున, సదరు కాంప్లెక్స్ ల నందలి ఈ క్రింది తెలిపిన షాపుల లీజులు రెన్యూవల్ చేయవలసియున్నది.

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, మూడు సంవత్సరముల లీజు కాలపరిమితి నిండిన షాపులకు లీజుదారులు సమీపంలో ఉన్న షాపుల మునుపటి అద్దె లేదా ప్రస్తుత మార్కెట్ విలువ కంటే 33 1/3% ఎక్కువ మొత్తంలో లీజును పునరుద్ధరించడానికి అంగీకరిస్తే, ఏది ఎక్కువ అయితే దానిని అద్దెగా నిర్ణయించవలసినదిగా తెలియజేసియున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పేరు మరియు రెన్యూవల్ చేయవలసిన షాపుల నంబర్లు ఈ దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సంఖ్య | కాంప్లెక్స్ నెంబరు | కాంప్లెక్స్ పేరు | లీజు రెన్యూవల్ చేయవలసిన షాపు నంబర్లు | లీజు రెన్యూవల్ చేయ వలసిన మొత్తము షాపుల సంఖ్య |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | 52 | న్యూ కాళేశ్వరరావు జనరల్ మార్కెట్ | A2, A8, A9, B34, B37, B38, B42, B67, B70, B71, B75, B78, B79, B101, B103, B111, B133, B134, B137, B143, B146, B147, B151, B153, B154, B157, B161, B162, B168, B170, B172, B173, B178, B180, B181, B182, B187, B188, B191, B194, B196, B198, B199, B200, B201, B202, B203, B205, B207, B211, B213, | 121 |

| | | | | |
|---|---|---|---|---|
| | | | B214, B215, B219, B220, B224, B226, B227, B228, B229, C20, C21, C28, C31, C32, C49, C50, C53, C54, C60, C65, C82, C83, C87, C90, C94, C97, C116, C126, C131, D15, D18, D19, D22, D25, D26, D30, D33, D56, D59, D64, D66, D81,D84, D85, D121, D122, D124, D128, D129, D132, FBL1, FF2, FF10, FF15, FF40, FF45, FF46, FF59, FF62, FF64, FF78, FF94, FF95, FF99, FF101, FF111, FF121, FF122, FF127, FF129. | |

కావున, ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, పై పట్టికలో పేర్కొనబడిన షాపుల యొక్క లీజు ప్రారంభ తేది, ప్రస్తుతపు అద్దె, సదరు అద్దెపై 33 1/3% పెంపుదల చేయగా వచ్చు మొత్తము మరియు ఆయా కాంప్లెక్స్ ల సమీపములో ప్రస్తుతము కొనసాగుచున్న అద్దె రెండింటిలో ఏది ఎక్కువ అయితే ఆ మొత్తము పెంచుటకు ప్రతిపాదించిన వివరములతో కూడిన జాబితాను యిందుతో జతపరచుచూ, ఆయా షాపులకు ఎదురుగా ప్రతిపాదించిన కాలములకు లీజు పొడిగించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N1-114748/2025 – E.No.100105)

16/164 - విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-2 ఏరియాలోని ఈ క్రింది తెలిపిన కాంప్లెక్స్ ల నందలి షాపుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల యొక్క లీజుకాలము 25 సంవత్సరములు లోపు వున్నందున, సదరు కాంప్లెక్స్ ల నందలి ఈ క్రింది తెలిపిన షాపుల లీజులు రెన్యూవల్ చేయవలసియున్నది.

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, మూడు సంవత్సరముల లీజు కాలపరిమితి నిండిన షాపులకు లీజుదారులు సమీపంలో ఉన్న షాపుల మునుపటి అద్దె లేదా ప్రస్తుత మార్కెట్ విలువ కంటే 33 1/3% ఎక్కువ మొత్తంలో లీజును పునరుద్ధరించడానికి అంగీకరిస్తే, ఏది ఎక్కువ అయితే దానిని అద్దెగా నిర్ణయించవలసినదిగా తెలియజేసియున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పేరు మరియు రెన్యూవల్ చేయవలసిన షాపుల నంబర్లు ఈ దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సంఖ్య | కాంప్లెక్స్ నంబరు | కాంప్లెక్స్ పేరు | లీజు రెన్యూవల్ చేయవలసిన షాపు నంబర్లు | లీజు రెన్యూవల్ చేయవలసిన మొత్తము షాపుల సంఖ్య |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | 32 | డా.యన్.టి.ఆర్.పార్కింగ్-కం-కమర్షియల్ కాంప్లెక్స్ | 1, 15, 27 (SC), 32 (SC), 48, 54, 58 (SC), 81 (SC), 96, LGF1 & LGF7 | 11 |
| 2 | 71 | గాంధీనగర్ రిజర్వాయర్ (ఉత్తరం) షాపింగ్ కాంప్లెక్స్ | 1, 2, 3, 4, 5, 6 (SC), 7, 8, 9, 10, 11, 12 (SC), 13, 14, 15 (ST) & 16 | 16 |
| 3 | 72 | గాంధీనగర్ రిజర్వాయర్ (తూర్పు) షాపింగ్ కాంప్లెక్స్ | 1, 2, 6 (SC), 13, 17, 18 (SC), 19 & 20 | 8 |

కావున, ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, పై పట్టికలో పేర్కొనబడిన షాపుల యొక్క లీజు ప్రారంభ తేది, ప్రస్తుతపు అద్దె, సదరు అద్దెపై 33 1/3% పెంపుదల చేయగా వచ్చు మొత్తము మరియు ఆయా కాంప్లెక్స్ ల సమీపములో ప్రస్తుతము కొనసాగుచున్న అద్దె రెండింటిలో ఏది ఎక్కువ అయితే ఆ మొత్తము పెంచుటకు ప్రతిపాదించిన వివరములతో కూడిన జాబితాను యిందుతో జతపరచుచూ, ఆయా షాపులకు ఎదురుగా ప్రతిపాదించిన కాలములకు లీజు పొడిగించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N3-114775/2025 – E.No.100119)

17/165- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3 ఏరియాలోని ఈ క్రింది తెలిపిన కాంప్లెక్స్ ల నందలి షాపుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల యొక్క లీజుకాలము 25 సంవత్సరములు లోపు వున్నందున, సదరు కాంప్లెక్స్ ల నందలి ఈ క్రింది తెలిపిన షాపుల లీజులు రెన్యూవల్ చేయవలసియున్నది.

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, మూడు సంవత్సరముల లీజు కాలపరిమితి నిండిన షాపులకు లీజుదారులు సమీపంలో ఉన్న షాపుల మునుపటి అద్దె లేదా ప్రస్తుత మార్కెట్ విలువ కంటే 33 1/3% ఎక్కువ మొత్తంలో లీజును పునరుద్ధరించడానికి అంగీకరిస్తే, ఏది ఎక్కువ అయితే దానిని అద్దెగా నిర్ణయించవలసినదిగా తెలియజేసియున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పేరు మరియు రెన్యూవల్ చేయవలసిన షాపుల నంబర్లు ఈ దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సంఖ్య | కాంప్లెక్స్ నంబరు | కాంప్లెక్స్ పేరు | లీజు రెన్యూవల్ చేయవలసిన షాపు నంబర్లు | లీజు రెన్యూవల్ చేయవలసిన మొత్తము షాపుల సంఖ్య |
|---|---|---|---|---|
| *1* | *2* | *3* | *4* | *5* |
| 1 | 44 | VMC కమర్షియల్ కాంప్లెక్స్, సాయిబాబా టెంపుల్ రోడ్, పటమట | 5 & 8 | 2 |
| 2 | 64 | VMC షాపులు, ODA కమ్యూనిటీ హాలు దగ్గర | 1, 2, 3 & 4 | 4 |

కావున, ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, పై పట్టికలో పేర్కొనబడిన షాపుల యొక్క లీజు ప్రారంభ తేది, ప్రస్తుతపు అద్దె, సదరు అద్దెపై 33 1/3% పెంపుదల చేయగా వచ్చు మొత్తము మరియు ఆయా కాంప్లెక్స్ ల సమీపములో ప్రస్తుతము కొనసాగుచున్న అద్దె రెండింటిలో ఏది ఎక్కువ అయితే ఆ మొత్తము పెంచుటకు ప్రతిపాదించిన వివరములతో కూడిన జాబితాను యిందుతో జతపరచుచూ, ఆయా షాపులకు ఎదురుగా ప్రతిపాదించిన కాలములకు లీజు పొడిగించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-110030/2020 – E.No.100082)

18/166- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో కృష్ణలంక ఏరియాలో స్వర్గపురి సమీపమున గల ఎలక్ట్రికల్ క్రిమిటోరియం గల ప్రాంగణములో పార్థివ దేహములను దహనము చేయుటకు 9 మంది సభ్యులు ఒకే యూనిట్ గా ఏర్పడి సదరు 200 చదరపు గజముల స్థలమును వినియోగించుకొని సమిష్టిగా దహన సంస్కరణలకు కట్టెలు విక్రయించి సదరు మొత్తము స్థలమునకు నెలసరి అద్దె రూ.3,000/-లు + GST @ 18% కలిపి చెల్లించు పద్ధతిపై ది.01-01-2020 నుండి 31-12-2022 వరకు లీజు కేటాయించుచూ స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.22, ది.11-09-2019ను చదవడమైనది.

అందుపై, స్వర్గపురి సమీపమున గల కట్టెల విక్రయదారుల లీజు కాలము ది.31-12-2022తో ముగిసినందున, ది.01-01-2023 నుండి 31-12-2025 వరకు ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3% చొప్పున అద్దె పెంచుచూ సదరు లీజు కాలము పొడిగించవలసినదిగా, సదరు 9 మంది కట్టెల విక్రయదారులు కోరియున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, మూడు సంవత్సరముల లీజు కాలపరిమితి నిండిన షాపులకు లీజుదారులు సమీపంలో ఉన్న షాపుల మునుపటి అద్దె లేదా ప్రస్తుత మార్కెట్ విలువ కంటే 33 1/3% ఎక్కువ మొత్తంలో లీజును పునరుద్ధరించడానికి అంగీకరిస్తే, ఏది ఎక్కువ అయితే దానిని అద్దెగా నిర్ణయించుచూ లీజు కాలము పొడిగించవలసినదిగా తెలియజేసియున్నారు.

కావున, స్వర్గపురి సమీపమున గల 9 మంది కట్టెల విక్రయదారులు కోరిన విధముగా మరియు ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, మరియు స్వర్గపురీ చుట్టుప్రక్కల షాపులు ఏమియు లేనందున ప్రస్తుతము చెల్లించుచున్న అద్దె రూ.3,000/-లపై 33 1/3% చొప్పున అద్దె పెంచుచూ ది.01-01-2023 నుండి 31-12-2025 వరకు నెలవారీ అద్దె రూ.4,000/-లు + GST @ 18% కలిపి చెల్లించు పద్ధతిపై సదరు లీజు కాలము పొడిగించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవటమైనది.
(Rc.N5-107120/2019 – E.No.100083)

19/167 - ది రీజినల్ జాయింట్ ట్రాన్స్ పోర్టు కమీషనర్, విజయవాడ రీజియన్, Zone-II వారు వారి లేఖ Rc.No.04/A1/2023, Dt.05-08-2025 నందు ప్రస్తుతం, రీజినల్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ కార్యాలయం, జోన్-II కార్యాలయం విజయవాడ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కార్యాలయము నందే కొనసాగుచున్నదని, అందుపై సాధారణ విధులకు అంతరాయం కలుగుచున్నందున, పరిపాలన సౌలభ్యం దృష్ట్యా, విజయవాడ నందు రీజినల్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమీషనర్ కార్యాలయం, జోన్-II ప్రత్యేక కార్యాలయంగా ఏర్పాటు చేయవలసియున్నది. ఇందుపై, బృందావన్ కాలనీలో గల వినయ్‌ఘర్ నందు ఫ్లాట్ ఖాళీగా ఉన్నదని, కార్యాలయ వసతికి అనుకూలముగా వున్నందున, సదరు ఫ్లాట్ ను కేటాయించవలసినదిగా కోరినారు.

అందుపై, బృందావన కాలనీ నందలి విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వినయ్‌ఘర్ అపార్ట్మెంట్ నందు 1128 చ.అడుగుల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం.201 ఖాళీగా వున్నదని మరియు రీజినల్ జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ కార్యాలయం, జోన్-II వారికి కేటాయించవచ్చునని రెవిన్యూ ఇనస్పెక్టరు-III (ఎస్టేట్స్) వారు రిమార్కుల నందు తెలియజేసియున్నారు.

ప్రభుత్వము వారు G.O.Ms.No.37, Finance (FMU-TR&B) Department, dt.07-03-2016 నందు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయములు ప్రైవేటు బిల్డింగ్ లలో ఏర్పాటు చేసుకొను సందర్భములో చెల్లించవలసిన అద్దెను విజయవాడ ప్రాంతములో చ.అ నకు రూ.15/-లు చెల్లించవలసినదిగాను మరియు ప్రతి రెండు సంవత్సరముల లీజు కాలము తదుపరి నిర్ణయించిన అద్దె పై 5% పెంపుదలతో చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసియున్నారు.

కావున, ది జాయింట్ ట్రాన్స్ పోర్టు కమీషనర్, విజయవాడ రీజియన్, Zone-II వారు కోరిన విధముగా, బృందావన కాలనీ నందు విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వినయ్‌ఘర్ అపార్ట్‌మెంట్ నందు 1128 చ. అడుగుల విస్తీర్ణము గల ఫ్లాట్ నెం.201 నందు ది రీజినల్ జాయింట్ ట్రాన్స్ పోర్టు కమీషనర్, విజయవాడ, Zone-II కార్యాలయమును ఏర్పాటు చేసుకొనుటకు, పై పేర్కొనిన ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి చ.అ. నకు రూ.15/-లు చొప్పున లెక్కించగా, ఫ్లాట్ నెం.201కు నెలసరి అద్దె రూ.16,920/- (1128 Sft. X Rs.15/- per Sft.)లుగా నిర్ణయిస్తూ మరియు ప్రతి రెండు సంవత్సరముల బ్లాక్ పీరియడ్ కు కొనసాగుచున్న అద్దెపై 5% పెంపుదలతో అద్దె వసూలు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.N5-113779/2025 – E.No.100022)

20/168- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని అజిత్ సింగ్ నగర్ నందు గల మాకినేని బసవ పున్నయ్య స్టేడియము లోని జిమ్ బిల్డింగ్ ను ఆధునీకరించి, నూతన వ్యాయామ పరికరములను ఏర్పాటు చేసి నగర క్రీడాకారులకు అందుబాటులోనికి తీసుకురావటం జరిగినది. నగరపాలక సంస్థ ఆదాయ వనరుల సమీకరణ మరియు జిమ్ సక్రమ నిర్వహణ చేయుటకు సదరు జిమ్ రుసుములను నిర్ధారించవలసియున్నది. మాకినేని బసవ పున్నయ్య స్టేడియము జిమ్ నందు 2013వ సంవత్సరము నుండి దిగువ తెలుపబడిన రుసుములు వసూలు చేయుట జరుగుచున్నది.

| ప్రస్తుత రుసుము | | | | ప్రతిపాదిత రుసుము | | | |
|---|---|---|---|---|---|---|---|
| పెద్దలకు | | విద్యార్థులకు | | పెద్దలకు | | విద్యార్థులకు | |
| సభ్యత్వ రుసుము | నెల వారీ రుసుము | సభ్యత్వ రుసుము | నెల వారీ రుసుము | సభ్యత్వ రుసుము | నెల వారీ రుసుము | సభ్యత్వ రుసుము | నెల వారీ రుసుము |
| 0/- | 200/- | 0/- | 100/- | 500/- | 300/- | 300/- | 200/- |

కావున పై పేర్కొన్న విధముగా మాకినేని బసవ పున్నయ్య స్టేడియము సభ్యత్వ రుసుములు మరియు నెలవారీ రుసుములను నిర్ణయించుటకు కోరుచున్న ఆఫీసు వారి సూచనను స్థాయీ సంఘం వారి ముందుంచుటమైనది.
(ఆర్.సి. స్పోర్ట్స్-116809/2024)

21/169- విజయవాడ నగరపాలక సంస్థ సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-07-2025 నుండి ది.31-07-2025వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

## పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ కె.ప్రభుదాస్,
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**లేఖ నెం. ఆర్ సి. ఎమ్3-108634/2021, తేది: 17-09-2025**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.25-08-2025 సోమవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ i/c.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.25-08-2025న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1 / 149 | ధృవీకరించడమైనది. |
| 2 / 150 | ఆమోదించడమైనది. |
| 3 / 151 | వాయిదా వేయడమైనది. |
| 4 / 152 | ఆమోదించడమైనది. |
| 5 / 153 | వాయిదా వేయడమైనది. |
| 6 / 154 | ఆమోదించడమైనది. |
| 7 / 155 | ఆమోదించడమైనది. |
| 8 / 156 | ఆమోదించడమైనది. |
| 9 / 157 | ఆమోదించడమైనది. |
| 10 / 158 | ఆమోదించడమైనది. |
| 11 / 159 | ఆమోదించడమైనది. |
| 12 / 160 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 13 / 161 | ఆమోదించడమైనది. |
| 14 / 162 | వాయిదా వేయడమైనది. |
| 15 / 163 | ఆమోదించడమైనది. |
| 16 / 164 | ఆమోదించడమైనది. |
| 17 / 165 | ఆమోదించడమైనది. |
| 18 / 166 | ఆమోదించడమైనది. |
| 19 / 167 | ఆమోదించడమైనది. |
| 20 / 168 | ఆమోదించడమైనది. |
| 21 / 169 | రికార్డు చేయడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా లోని 21 / 169 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.01-07-2025 నుండి 31-07-2025 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 01-07-2025 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-07-2025 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 9,68,83,530 | 15,02,88,157 | 24,71,71,687 | 23,02,63,138 | 1,69,08,549 |
| b | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 34,13,88,688 | 6,23,94,410 | 40,37,83,098 | 9,86,03,477 | 30,51,79,621 |
| 2 | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 0 | | 0 | 0 | 0 |
| 3 | అమృత్ పథకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ) | 5,61,41,050 | 0 | 5,61,41,050 | 0 | 5,61,41,050 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ) | 196,86,87,341 | 0 | 196,86,87,341 | 0 | 196,86,87,341 |
| 6 | **ఇతర ఫండ్స్** | | 0 | | 0 | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,60,993 | 0 | 4,60,993 | 0 | 4,60,993 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 3,72,798 | 0 | 3,72,798 | 0 | 3,72,798 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 14,93,655 | 0 | 14,93,655 | 0 | 14,93,655 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,58,371 | 0 | 2,58,371 | 0 | 2,58,371 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 12,65,110 | 0 | 12,65,110 | 0 | 12,65,110 |
| 6 | రే (RAY) | 8,60,591 | 0 | 8,60,591 | 0 | 8,60,591 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,56,723 | 0 | 32,56,723 | 0 | 32,56,723 |
| 8 | రోడ్లు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 16,06,651 | 0 | 16,06,651 | 0 | 16,06,651 |
| 9 | బుడమేరు ఫ్లడ్ రిలీఫ్ ఫండ్ | 30,05,39,473 | 0 | 30,05,39,473 | 30,05,39,473 | 0 |
| 10 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 49,082 | 0 | 49,082 | 0 | 49,082 |
| 11 | లబ్ధిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 1,24,751 | 0 | 1,24,751 | 0 | 1,24,751 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.01-07-2025 నుండి 31-07-2025 వ తేది వరకు జమ ఖర్చు వివరములు

②

| వ. నెం. | వివరములు | 01-07-2025 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-07-2025 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 12 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,42,569 | 0 | 17,42,569 | 0 | 17,42,569 |
| 13 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,42,482 | 0 | 2,42,482 | 0 | 2,42,482 |
| 14 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 8,585 | 0 | 8,585 | 0 | 8,585 |
| 16 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 39,34,523 | 0 | 39,34,523 | 0 | 39,34,523 |
| 17 | యం పి ఫండ్స్ (M.P.Grant) | 23,83,807 | 0 | 23,83,807 | 0 | 23,83,807 |
| 18 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 11,65,126 | 0 | 11,65,126 | 0 | 11,65,126 |
| 19 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 20 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 31,881 | 0 | 31,881 | 0 | 31,881 |
| 21 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 12,10,188 | 0 | 12,10,188 | 0 | 12,10,188 |
| 22 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 3,31,732 | 0 | 3,31,732 | 0 | 3,31,732 |
| 23 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 50,60,788 | 0 | 50,60,788 | 0 | 50,60,788 |
| 24 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 25 | దుర్గగుడి అభివృద్ధి నిధులు (దసరా మెయిన్ టెన్స్) | 27,03,143 | 0 | 27,03,143 | 0 | 27,03,143 |

| 01-07-2025 నుండి 31-07-2025 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | ③ |
|---|---|---|
| వ.నెం. | **జమలు** | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 11,12,70,377 |
| 2 | ఇతర పన్నులు | 5,25,70,476 |
| 3 | అమృత్ గ్రాంట్ | 1,01,11,208 |
| 4 | డిస్ట్రిక్ట్ డెవెలప్మెంట్ ఫండ్ | 78,08,742 |
| 5 | సిపియస్ ఫండ్ ట్రాన్స్ఫర్ టు జనరల్ ఫండ్ | 1,00,00,000 |
| 6 | ఇతరములు | 2,09,21,764 |
| | **మొత్తం** | **21,26,82,567** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 11,36,20,110 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 53,48,793 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు మరియు కో ఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,46,300 |
| 4 | జీత భత్యములు | 52,96,334 |
| 5 | ఇ.ఎస్.ఐ చెల్లింపులు | 33,02,258 |
| 6 | జి ఎస్ టి చెల్లింపులు | 51,68,525 |
| 7 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 22,29,710 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 18,86,150 |
| 9 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 33,07,993 |
| 10 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 1,97,56,125 |
| 11 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 1,33,18,164 |
| 12 | పి. అర్.ఒ. గౌరవ వేతనము | 39,700 |
| 13 | యు సి డి సెక్షన్ "సీ" బిల్లులు | 1,55,070 |
| 14 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 40,000 |
| 15 | లీగల్ సెల్ "సీ" బిల్లులు | 4,89,130 |
| 16 | ఇంజనీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 3,99,806 |
| 17 | క్లాప్ వాహనములకు చెల్లింపులు | 1,00,00,000 |
| 18 | పి. అర్.ఒ. సెక్షన్ "సీ" బిల్లులు | 11,06,749 |
| 19 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 12,000 |
| 20 | అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్స్) సెక్షన్ "సీ" బిల్లులు | 17,33,032 |
| 21 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,24,570 |
| 22 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 12,20,667 |
| 23 | పెట్రోల్ కొనుగోలు | 10,97,788 |
| 24 | పోస్టల్ చార్జెస్ | 10,000 |
| 25 | టెలిఫోన్ బిల్లులు | 2,92,323 |
| 26 | CPS ఎంప్లాయిస్ షేర్ | 75,662 |
| 27 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 2,61,39,043 |
| 28 | జి.పి.ఎఫ్ చెల్లింపులు | 50,00,000 |
| 29 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 17,01,567 |
| 30 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 15,95,569 |
| 31 | SBI లోన్ వడ్డీ చెల్లింపులు | 51,50,000 |
| | **మొత్తము** | **23,02,63,138** |

(4)

విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల ది. 01-07-2025 నుండి 31-07-2025 వరకు పంపబడిన బిల్లుల వివరములు

| వ.నెం. | వివరములు | మొత్తం (రూ.) |
|---|---|---|
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 7,80,95,232 |
| 2 | **కంటిన్యూజెంట్ బిల్లలు చెల్లింపులు** | 1,94,98,044 |
| 3 | పేపర్ ప్రకటన చెల్లింపులు | 10,10,201 |
| | **మొత్తము** | **9,86,03,477** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

22/8/2025

సెక్రటరీ, I/c
విజయవాడ నగరపాలక సంస్థ.

22.8.25
22.8.25